# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 304 పేజీలు - 6 మంగళవారం 24 సెప్టెంబర్ 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అమృత్‌లో జరిగిన అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచారణను కోరాలని డిమాండ్ చేశారు. దేశంలోని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్

వివరాలు 2లో

## వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు

● పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం

● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం ఆదేశాలు


**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## లడ్డూ ప్రసాదాలపై అనుమానాలు వద్దు: టీటీడీ

**తొలి అక్షరం/అమరావతి,సెప్టెంబర్ 24:** ఇక నుంచి లడ్డూ ప్రసాదాలపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని టీటీడీ తెలిపింది. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, సంప్రోక్షణతో పోయాయని చెప్పింది.మార్చిన నెయ్యితోనే లడ్డూలు చేస్తున్నామని వెల్లడించింది. ప్రసాదాల తయారీ కేంద్రాలతో పాటు ఆలయంలోని అన్ని విభాగాల్లో సంప్రోక్షణ చేస్తున్నామని స్పష్టం చేసింది.

## పాఠశాలల్లో సెక్స్ ఎడ్యుకేషన్ ఉండాలి: సుప్రీం కోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** పిల్లలకు లైంగిక విద్య అత్యంత ఆవశ్యకమని సుప్రీం కోర్టు తాజాగా అభిప్రాయపడింది. పాఠశాలల్లో సెక్స్ ఎడ్యుకేషన్ ఉండాలని పేర్కొంది.'లైంగిక విద్య పాశ్చాత్యుల విధానమని, మన వద్ద ప్రారంభిస్తే పిల్లలు చెడిపోతారని ఓ దుష్ప్రచారం ఉంది. ఓ అధ్యయనం ప్రకారం.. సమగ్ర సెక్స్ ఎడ్యుకేషన్ వారిలో అవగాహనను పెంచుతుంది. తద్వారా వారు పోర్న్కు, లైంగిక నేరాలకు అలవాటు పడకుండా ఆపే అవకాశం ఉంటుంది' అని తెలిపింది.

## గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

బిఆర్ఎస్ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు

ఆస్పత్రిలో వసతుల పరిశీలనకు వెళ్లిన టీమ్

పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణు లైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామన్నారు. గాంధీ దవాఖానకు కమిటీని వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటు న్నారని ప్రశ్నించారు. వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు దాస్తున్నదని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రయత్నించినా వాస్తవాలను దాచలేర న్నారు. వాస్తవ పరిస్థితిని బయటకు తీసుకొచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. గాంధీ సహా రాష్ట్రంలోని దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు నియమించిన బీఆర్ ఎస్ నిజ నిర్ధారణ కమిటీకి కాంగ్రెస్ సర్కార్ అడ్డం కులు సృష్టిస్తున్నది. ప్రభుత్వ హాస్పిటళ్లలో పరిస్థితులను అధ్యయనం చేయకుండా నిర్బంధాలకు పాల్పడు తున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నేటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనుంది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు గాంధీ దవాఖానను సందర్శించాల్సి ఉన్నది. దీంతో రాజయ్య సహా కమిటీ సభ్యులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వారి ఇండ్ల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు గాంధీ దవాఖాన వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. హాస్పిటల్‌లోకి వెళ్తున్న ప్రతిఒక్కరిని తనిఖీచేస్తున్నారు.

## కుల గణన పేరు చెప్పడానికే మోడీ భయపడుతున్నారు: రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/ఢిల్లీ, సెప్టెంబర్ 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుం టామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని మోడీ భయపడుతున్నారని అన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఆయనకు ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. "బహుజన వ్యతిరేక బీజేపీ ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా – రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వమని అన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.


## హైదరాబాద్లో భారీ వర్షం..

**- వాహనదారుల తీవ్ర ఇబ్బందులు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** హైదారాబాద్ మహా నగరంలో పలు చోట్ల వర్షం కురిసి ంది. తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, దిల్సుఖ్నగర్, చంపాపేట్, సైదాబాద్, సరూర్నగర్, కోఠి, చాంద్రయణగుట్ట, మాదాపూర్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లోవర్షంకురిసింది.రహదారులపైనీరునిలిచిపోవడంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి







## సునీత ఇంటిపై దాడి హేయం: ఖండించిన మాజీ మంత్రి సబిత

## రేషన్ కార్డులు ఉన్న వారికి తీపి కబురు చెప్పిన ప్రభుత్వం

తొలి అక్షరం/హైదరాబాద్, 23: రేషన్ కార్డు ఉన్న వారు రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా సరకులు తీసుకోవచ్చని సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకొస్తున్నామని, ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డులు అందిస్తామన్నారు. ఇన్చార్జి మంత్రులు వారంలో రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సీఎం సూచించారు. కాగా, వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసందే.

## ఫీజు ఇవ్వలేదని కుట్లు తొలగించిన ప్రైవేట్ దవాఖాన సిబ్బంది



తొలి అక్షరం/హైదరాబాద్, 23: ఫీజు ఇవ్వలేదని కుట్లు తొలగించిన ప్రైవేట్ దవాఖాన సిబ్బంది దాక్షిక ఘటన సోమవారం వెలుగులోకివచ్చింది. ఆసుపత్రులనేవి ప్రజల ప్రాణాలు రక్షించే లాగా ఉండాలా బ్రతికున్న ప్రజల ప్రాణాల రక్తాన్ని పీల్చుకు తాగే జలగల్లా తయారయ్యారనడానికి ఈ సంఘటన చూస్తే అర్థమవుతుందని ప్రజలు భావిస్తున్నారు.బైక్ అదుపుతప్పి కింద పడిన శ్రీను అనే యువకుడు కామారెడ్డి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాడు. డాక్టర్ ఫీజు రూ.300 చెల్లించి చూపించుకున్నాడు. గాయాలకు దవాఖాన సిబ్బంది కుట్లు వేసి డబ్బులు అడిగారు. డబ్బులు లేకపోవడంతో క్రెడిట్ కార్డు ద్వారా కడతానని చెప్పగా దవాఖాన సిబ్బంది నిరాకరించారు. అంతటితో ఆగకుండా యువకుడితోపాటు వెంట ఉన్న స్నేహితులపై దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి యువకుడికి వేసిన కుట్లను విప్పేసి పంపించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందజేసిన మహేష్ బాబు దంపతులు



తొలి అక్షరం/హైదరాబాద్, 24: తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షలు విరాళం అందజేసిన సినీ నటుడు మహేష్ బాబు దంపతులు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి చెక్ ను మహేష్ బాబు దంపతులు అందజేసారు. ఏయంబి తరపున మరో రూ.10లక్షలు విరాళం మహేష్ బాబు అందజేయడం జరిగింది

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24: ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభాకరరావుపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని ఇంటర్ పోల్‌కు సీబీఐ లేఖ రాసింది. హైదరాబాద్ పోలీసుల విజ్ఞప్తికి సీబీఐ అనుమతి ఇచ్చింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకరరావు, శ్రావణ్ రావులకు త్వరలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయనుంది.ప్రధాన నిందితులుగా భావిస్తున్న ప్రభాకరరావు, శ్రావణ్‌రావులు అమెరికాలో ఉన్నట్లు గుర్తించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావు, మీడియా ప్రతినిధి శ్రావణ్ రావులకు ఇంటర్ పోల్ నోటీసులు జారీ కానున్నాయి. ఈ విషయంపై హైదరాబాద్ పోలీసులు గత కొద్ది రోజులుగా సీబీఐ అధికారులకు కేసు దర్యాప్తు మొత్తం వివరించారు. అయితే ప్రభాకరరావు, శ్రావణ్ రావులు విచారణకు హాజరైతేనే కేసు పురోగతి ఉంటుందని అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేసేందుకే ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసి పెద్ద మొత్తంలో లబ్ది పొందారు. ఈ కేసులో చాలా దర్యాప్తు చేయాల్సి ఉందని సీబీఐ అధికారులకు పూర్తి నివేదికలు అందించారు. ఈ నిదేదిక లు తీసుకున్న సీబీఐ అధికారులు అమెరికాలో ఉన్న ప్రభాకరరావు, శ్రావణ్ రావులను ఇంటర్ పోల్ అధికారులు సహాయం కోరారు.

## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్23: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని విమర్శలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్టు భావించాల్సి వస్తుందని అన్నారు. సీవీసీ లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా నేనే వ్యక్తిగతంగా చొరవ చూపుతానని తెలిపారు.

## పార్టీ ఫిరాయింపులు రాజ్యాంగ విరుద్ధం

### - హైకోర్టులో కెఏ పాల్ పిటిషన్..ఎమ్మెల్యేలకు నోటీసులు



తొలి అక్షరం/హైదరాబాద్, 23: పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఏలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 'ప్రజాశాంతి పార్టీ' అధ్యక్షుడు కెఏ.పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు, పది మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలకు నోటీసులు జారీ చేసింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధం అని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కెఏ.పాల్ తన పిటిషన్ లో కోరారు. ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బిఆర్ఎస్ టికెట్ పై గెలుపొంది, ఆరునెలలు గడవక ముందే మరో పార్టీలోకి జంప్ చేశారని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. రాజీనామా చేయకుండ వేరే పార్టీలో చేరడం తప్పని, అది చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాగలదని వాదించారు. కెఏ. పాల్ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 10 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏ లకు నోటీసులు జారీ చేసింది. ఇదివరలో స్పీకర్ కూడా తాకీదులు కూడా జారీ చేసింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకుంటే సుమోటోగా కేసును విచారిస్తామని అసెంబ్లీ స్పీకర్ కు స్పష్టం చేసింది. ఇప్పుడు కెఏ.పాల్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు ఫిరాయింపు ఎంఎల్ఏలను మరింత ఇరకాటంలో పడేసింది.

## దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి

### - అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి

### - బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు

తొలి అక్షరం/హైదరాబాద్, 23:చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్‌ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్ గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.



# సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



తొలి అక్షరం/హైదరాబాద్, 23: సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో 60.39 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 146.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలకు గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని మిల్లర్లను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఈ సమీక్షలో.. 2024-25 వానా కాలం మార్కెటింగ్ సీజన్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందన్నారు. అందుకు 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

## పదేళ్ల పాలనలో వైద్యవ్యవస్థ సర్వనాశనం

### - కెటిఆర్ విమర్శలపై మంత్రి దామోదర్ ఎదురుదాడి



తొలి అక్షరం/హైదరాబాద్,23: గత పదేళ్లలో నిర్వీర్యమైన వైద్య వ్యవస్థను తాము గాడిలో పెడుతున్నామని మంత్రి దామోదర రాజనరసింహ వెల్లడించారు.కమిటీల పేరుతో భారాస కాలయాపన చేసిందే తప్ప... శాశ్వత పరిష్కారం చూపించలేదని విమర్శించారు. భారాస నిర్లక్ష్యం కారణంగా వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతాశిశు మరణాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలను మంత్రి దామోదర రాజనరసింహ ఖండించారు. ఎక్స్‌లోనే కేటీఆర్‌కు సమాధానం ఇచ్చారు. 2017లో కోఠి ప్రసూతి ఆస్పత్రిలో మూడు రోజుల్లో ఆరుగురు బాలింతలు మృతి చెందారని గుర్తు చేశారు. అదే ఏడాది నిలోఫర్‌లో ఐదు రోజుల్లో ఐదుగురు బాలింతలు మరణించారని పేర్కొన్నారు. 2022లో కుటుంబ నియంత్రణ కోసం చేసిన డీపీఎల్ క్యాంపుల్లో నలుగురు మహిళలు మృతి చెందిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. డీపీఎల్ క్యాంపులో జరిగిన ఘటన కారణంగా మరణించిన వారి పిల్లలు అనాథలయ్యారని.. అప్పట్లో ఆ పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య, ఉద్యోగం, ఇల్లు హామీలు అటకెక్కాయని మండిపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గినట్లు చెప్పారు.

## సునీత ఇంటిపై దాడి హేయం: ఖండించిన మాజీమంత్రి సబిత



తొలి అక్షరం/హైదరాబాద్, 23: సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డీజీపీ జితేందర్‌ను సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మణిదీపక్ ఫిర్యాదుతో కాంగ్రెస్ కార్యకర్తలు రమేశ్, నరసింహ, భాస్కర్, సుధాకర్‌పై కేసు నమోదైనట్లు వివరించారు.

## కాంగ్రెస్ వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి: హరీష్ రావు

తొలి అక్షరం/హైదరాబాద్, 23: కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 'ఖమ్మం జిల్లా రైతులు ఏం పాపం చేశారు?సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యిందని మంత్రులు చెప్పారు. మరి వైరా దిగువన ఉన్న రైతులకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదు? రుణమాఫీ చేస్తానని భద్రాద్రి రామయ్యపై ఒట్టేసి మాట తప్పారు. వరద బాధితులకు ఇప్పటివరకు పూర్తి పరిహారం ఇవ్వలేదు' అని ప్రెస్మీట్లో మండిపడ్డారు.

## రాముడి చాటు భరతుడిలా భాధ్యతలు చేపట్టాను: సీఎం అతిశీ

తొలి అక్షరం/ఢిల్లీ, 23: రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సీఎం అతిశీ పేర్కొన్నారు.అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ.. సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ పై తనకున్న భక్తిని చాటుకున్నారు. గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు.ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్ కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనా బాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి ఇక్కడికి (సీఎంవోకు) వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.



## పాపయ్యపేట,కోనాపురంలో పల్లె దావకానను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే వైద్య రంగం మెరుగునపడింది ఎమ్మెల్యే దొంతి కోనాపురం పాపాయ్యపేటల్లో పల్లె దవాఖాన లను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారు హాస్పటల్ రికార్డులను పరిశీలించి ఓపి లో ఎంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్లతో చర్చించి ఆయా దావఖాన లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డిఎంఎంహెచ్వో, ఎంపీడీవో,డాక్టర్లు,పాల్గొన్నారు.

## దుస్తువులు ఇప్పించుటకై ఎంపీడిఓకు వినతి..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 23:**గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండుగను రావాల్సిన దుస్తువులు ఇప్పించుటకై స్థానిక ఎంపీడీవో బాలరాజు వినతి పత్రం అంద జేశారు. అనంతరంసోమవారంమండలంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ కార్యదర్శి బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ,పారిశుధ్య కార్మికులకు రావలసినది ఒక సంవత్సరమునకు రెండు జతల బట్టలు మాస్కులు బ్లౌజులు కొబ్బరి నూనె బెల్లం బూట్లు సబ్బులు ప్రభుత్వం నుండి రావలసి ఉండగా నేటికీ అందజేయక పోవడం విడ్డూరమన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్యంలో ముఖ్య భూమిక పోషించే కార్మికులకు ప్రతి సంవత్సరం దుస్తులు అందజేయడం ఆనవాయితీగా వస్తున్నదని అదే మారిగా ఈ సంవత్సరం కూడా అందజేయాలని,గ్రామ గ్రామాల కార్యదర్శుల ఎంపీడీవో ఆదేశాలు జారీ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్తూరి నరసయ్య ఎల్తూరి కృష్ణ హెచ్ వెంకన్న రామకోటి రఘు భూక్యా బికన్ తదితరులుపాల్గొన్నారు.

## పల్లె దావకాణలను ప్రారంభించిన ఎమ్మెల్యే


### - కాంగ్రెస్ ప్రభుత్వంతోనే వైద్య రంగ అభివృద్ధి: ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 23:** చెన్నారావుపేట మండలం కేంద్రంలో ని కోనాపురం పాపాయ్యపేటల్లో పల్లె దవాఖానల ను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాస్పటల్ రికార్డులను పరిశీలించి ఓ.పిలో ఎంత మంది రోగులు సంఖ్యలు పరిశీలించడం జరిగింది అనంతరం డాక్టర్లతో చర్చించి దావఖాన పేషంట్ల సంఖ్యను బట్టి అవసరమయ్యే అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు.అదేవిధంగా ప్రజల ఈ పల్లె దావకాణని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల అధ్యక్షులు మండలకాంగ్రెస్ .నాయకులు, డిఎంఎంహెచ్వో,ఎంపీడీవో,డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేనీ కలిసిన తొలి అక్షరం ఎడిటర్ డాక్టర్ పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,సెప్టెంబర్23:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీ సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన తొలి అక్షరం ఎడిటర్ డాక్టర్ పస్తం సైదులు.



## డిఎంజేయూ రాష్ట్ర కమిటీ ఎన్నిక

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొడ్డు అశోక్ - మానుకోట వ్యక్తికి కీలక బాధ్యతలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),సెప్టెంబర్ 21:** డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక డి ఎం జె యూ వ్యవస్థాప అధ్యక్షుడు ముత్తేష్ ఆధ్వర్యంలో ఇటీవలే జరిగింది.హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగిన డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ సమావేశం స్థానిక ఎం ఎస్ రెడ్డి కాంప్లెక్స్ లో జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు బొడ్డు అశోక్ ఎన్నికయ్యారు.గత రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో జర్నలిస్ట్ గా పని చేశారు. గతంలో ఓ చానల్ లో సీఈఓ పనిచేసి స్థానికత పేరుతో 'మానుకోట టైమ్స్ న్యూస్' అనే డిజిటల్ ఛానల్ ని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజా సమస్యలను వెలికి తీయడంలో కీలక భూమిక పోషిస్తున్నారు.తన సీనియార్టీ, డిజిటల్ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్న అశోక్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు ముతేష్ తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర కీలక బాధ్యతలు అప్పజెప్పిన వ్యవస్థాపకులు ముతేష్, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్,జాతీయ నాయకులు చంద శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో డిజిటల్ విప్లవం ముందుకు పోయేందుకు,డిజిటల్ జర్నలిస్టుల హక్కుల సాధనకై, న్యాయమైన డిమాండ్ల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని అశోక్ తెలిపారు.అశోక్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానే గాక ఖమ్మం, భద్రాది కొత్తగూడెం,నల్గొండ,సూర్యాపేట జిల్లాల ఇన్చార్జి గా కూడా బాధ్యతలు అప్పచెప్పారు.అశోక్ స్వస్థలం జిల్లాలోని నెల్లికుదురు మండలం నైనాల గ్రామం.

## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి కనీస వేతనాలు అమలు చేయాలి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 23:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ ఆధ్వర్యంలో శ్రీయుత శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది అనంతరం సమస్యలను వివరిస్తూ పంచాయతీ ఉద్యోగులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నామని ఇప్పటివరకు పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలుగా నీ పీఎఫ్ గానీ ఈఎస్ఐ గాని గ్రా డ్యూటీ గాని ఎటువంటి ప్రభుత్వ సౌకర్యాలు నోచుకోలేదని మరియు గత ప్రభుత్వం పి ఆర్ సి లో పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకురాకుండా విస్మరించిందని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు మెడకు ఉరితాడులా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు న్యాయం చేయాలని 51 జీవో సవరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారని కనీస వేతనాలు అమలు చేయాలని పి అర్ సి పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని పంచాయతీ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడమైనది,బొక్కల శ్యామ్ కుమార్ గుండె ఐలయ్య కన్నం యాకయ్య జను శ్రీనులు పాల్గొన్నారు.

## వరి,పత్తి, మిర్చి పంటలలో ప్రస్తుత పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**తొలి అక్షరం /దంతాలపల్లి, సెప్టెంబర్ 23:** దంతాలపల్లి మండలంలో సోమవారం రోజున వరి,పత్తి, మిర్చి పంటలలో క్షేత్ర పర్యటనలు చేసి ప్రస్తుత పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసిన మండల వ్యవసాయ అధికారి పీ వాహిని.ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో సుడిదోమ ఆశించే అవకాశం కలదు.ఈ పురుగులు ఆశించిండం గమనించినట్లైతే, పొలంలోంచి నీటిని తీసివేసి, నివారణకు వర్షాలు తగ్గిన తరువాత, 1.5 గ్రా"ఎసిఫేట్ 75 ఎస్ పి,లీటరు నీటికి కలిపి వరి పైరు మొదళ్ళపై పడేట్లు పిచికారి చేయాలి.ఒకవేళ దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లైతే నివారణకు వర్షాలు తగ్గిన తరువాత, 0.4 గ్రా" డైనోటెఫ్యురాన్ 20 ఎస్ జి (లేదా) 0.60గ్రా"పైమెట్రోజిన్ 50 డబ్ల్యు జి(లేదా) ట్రైఫ్లూమెజోపైరిమ్ 0.485 మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.వరి :ప్రస్తుత గాలిలో అధిక తేమ వలన వరిలో బాక్టీరియా ఆకుఎండు తెగులు సోకే అవకాశం ఉంది వీటి లక్షణాలు గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 0.2 గ్రా" ప్లాంటోమైసిన్ లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.ప్రస్తుతం గాలిలో అధిక తేమ ఉండటం వలన వరిలోఅగ్గి తెగులు సోకే అవకాశం ఉంది వీటి లక్షణాలు గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 0.6 గ్రా" ట్రైసైక్లోజోల్ (లేదా) 1.5 మిల్లి లీటరు ఐసోప్రోథయోలేన్ లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలకు, వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం దీనిని గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 2 గ్రా" కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శిరీష, రైతులు ఉన్నారు.





## ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఆర్యవైశ్య నాయకుల వినతి

### - తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి
### - ఆర్యవైశ్య నాయకులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్ నేతృత్వంలో,పట్టణ మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యం లో,పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాల యానికి కొనసాగాలని కోరుకుంటూ సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించారని,తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అయన పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి యధా విధిగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిజ్జల అనిల్ జిల్లా ఉపాధ్యక్షులు సోమరామ్మూర్తి, గోపారపు రామ ఉపేందర్,జిల్లా నాయకులు బిజ్జాల వెంకటరమణ,జిల్లా సంస్కృతి క కమిటీ కన్వీనర్ ఇమ్మడి రాంబాబు, రేగురి శ్రీనివాస్, దారం మధు,ఆర్యవైశ్య సంఘం నాయకులు చిదురాల రవి,ఇమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి.....



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ శివారు ఊకల్ క్రాస్ రోడ్డు దగ్గర కోపరేటివ్ సొసైటీ నుండి నూతనంగా నిర్మాణం చేసిన పెట్రోల్ పంపును సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఈరోజు ప్రారంభించడం జరిగింది, ఈ సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... ముఖ్యంగా రైతుల కోసమే ఈ పెట్రోల్ పంపును పెట్టడం జరిగిందని దీనిని రైతులు రైతులంతా



సజావుగా వినియోగించుకోగలరని రాబోయే రోజులలో రైతుల కోసం పెట్రోల్ డీజిల్ అంత రాయితీని కూడా వచ్చేలాగా చేస్తామని కోపరేటివ్ సొసైటీకి ఇంకా కావలసిన నిధులు కూడా ప్రభుత్వం ద్వారా సమకూరుస్తామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలిపారు, అదేవిధంగా సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యంగా కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపడతామని రైతులు సన్న వడ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయాన్ని సజావుగా కొనసాగించాలని కోరారు అందులో భాగంగానే ఈ పెట్రోల్ పంపులు పెట్టించడం జరిగిందని వీటి ద్వారా వచ్చే ఆదాయంతో రైతులు పండించే పంటలను కొనుగోలు చేసి మేలు జరిగేలాగా చేస్తామని ప్రజలందరూ సహకరించి ఈ సొసైటీని కాపాడవలసిందిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 25న హైదరాబాద్‌లో జరిగే కులగణన మార్చ్‌ను విజయవంతం చేయండి

### - బీసీ కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
### - కులగణన చేస్తారా... లేదంటే కుర్చీలు ఖాళీ చేస్తారా..
### - బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహార్యాలీనీ విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ...బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 25న హాలో బీసీ...చలో హైదరాబాద్...కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ మరియు వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అదే విధంగా అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్ ను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఓడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు మద్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- అధ్యక్షులు భూక్య నరేష్**



**తొలి అక్షరం/నెక్కొండ,23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019లో 2020లో 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసింది. యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, పనిగంటలు,అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు,ఆరోగ్యం సంక్షేమం,తదితర అనేక ప్రాథమిక హక్కులను భంగం కలిగించే ఈ లేబర్ కోడ్ లను నిరసిస్తూ బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,దేశంలో అవలంబిస్తున్న నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని, విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలార్జిస్తున్నాయని,ప్రభుత్వ ఆయా సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనం కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులో భీమా సంస్థల వంటి కోట్లాది ప్రజల ప్రజాధనానికి భద్రత కల్పిస్తున్నది సమాజంలో అనగారిన తరగతి హక్కుల సామాజిక న్యాయం కాపాడబడుతున్నది అటువంటి ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి కార్మిక వర్గం అంతా ఐక్యం కావలసిన అవసరం ఉంది.జీతాల పెంపుదల కార్మికులకు సమ్మె సందర్భాలలో భేరసాల హక్కులను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. కార్మికహక్కులను కూడా కోల్పోయే పరిస్థితి ఉంది.తక్షణమే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గతంలో నరేంద్ర మోడీ పారిశుద్ధ్య కార్మికులను కాళ్లు కడుగుతూ సన్మానం చేస్తూ దేవుళ్లతో సమానంగా పోల్చడం జరిగిందని, దాని వలన కడుపు నిండడం లేదని వారు తినడానికి తిండి లేక కనీస వేతనాలు నోచుకోక ఆర్థికంగా వెనుకబడ్డారని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోలేక ఆ కుటుంబాల మొత్తం పారిశుధ్య కార్మికులు గానే మిగిలిపోతున్నారని వివిధ రాష్ట్రాలలో పారిశుద్ధ్య కార్మికులు పర్మనెంట్ నోచుకోక చాలా దీన వ్యవస్థలో ఉన్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలవారీగా పారిశుద్ధ్య కార్మికులకు గ్రాంటును మంజూరు చేస్తూ, అందరినీ పర్మినెంట్ చేయాలనిఆ విధంగా పూనుకోక కార్మిక చట్టాలనే రద్దుచేసి కార్మికులకు మొత్తానికే తీవ్రంగా అన్యాయం చేసే పరిస్థితిని తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డివైఎస్ మనబోతుల మల్లేశం మాట్లాడుతూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి న్యాయం చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య నరేష్ చలకలపల్లి వీరస్వామి,ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు,మాదారు బస్సు కే,శీను,చెరుకు ప్రభాకర్, ఆదిరెడ్డి, సరూప,బుజ్జమ్మ ఆరిశు సబితా,సింగం ఉపేంద్ర వెంకటేష్, గుజ్జు నూరి రాజు, ఎం రాజు,యాకలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి..

**- సిఐటియు మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు..**



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 23:** కార్మికులందరికీ 26వేల కనీస వేతనం అమలు చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇసం పెల్లి సైదులుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ,ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతన 26వేలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పదవి విరమణ పొందిన ప్రభుత్వ రంగంలో స్కీమ్ వర్కర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుమాండ్ల తిలక్ బొల్లం ఎల్లయ్య రవి ఐలేష్ శ్రీను యాకన్న చాంద్ పాషా విజయ టి వెంకన్న మల్లయ్య బికన్ వివిధ ప్రజాసంఘా నాయకులు పాల్గొన్నారు.

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో ఉత్తమ ఉపాధ్యాయలకు ఘన సన్మానం



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 23:** నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ తెరిస్సా హైస్కూల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ముత్తినేని రమేష్,రావుల శ్రావణి,పి,అనిత లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది జరిగింది.అదే విధంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలోని ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ఉత్తమ ప్రతిభ కనబరిచినటు వంటి ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రకటించడం జరుగుతుందిఈ కార్యక్రమంలో మెమొంటోళ్లను మరియు షల్వాను బహుకరించిన నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది.అదేవిధంగా పారదర్శకంగా ప్రతిభ కనబరిచిన టువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందించడం అనేటు వంటిది చాలా గర్వించదగినటువంటి విషయం. సెయింట్ థెరిస్సా పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు తీసుకున్న ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి

**- పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలి - ప్రజలకు ఇచ్చిన ఆరుగారంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి.. - రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి.. - బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జాటోత్ శీను**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 22:** రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జాటోత్ శీను అన్నారు.సోమవారం శీను విలేకర్లతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, రైతుల మీద అక్రమ కేసులు పెట్టడం తప్ప రైతుల యొక్క సమస్యలు పరిశీలించడంలో మోడీ విఫలమయ్యారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి గతంలో కంటే ఈసారి బడ్జెట్లో రూ.19వేల కోట్లు తగ్గించారని కూలీల పట్ల కూడా మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు .రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

**- గ్రామాల్లో ఆడి, పాడిన మహిళలు**



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 23:** మండల కేంద్రంలోఉత్సాహంగా మహిళలు ఈ వేడుకల్లో సోమవారం పాలుపంచుకున్నారు. ప్రతియేటా భాద్రపద అమావాస్య రోజు నుంచి ప్రారంభమయ్యే బొడ్డెమ్మ సంబురాల్లో మొదటిరోజు మహిళలు వివిధరకాల పూలతో ఒక అంతరంగా పేర్చి అందులో గౌరమ్మను ఉంచి పూజించడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి బతుకమ్మ ఆడారు. ‘వెనకొచ్చే ఆవులారా ఉయ్యాలో.. ఎర్ర ఆవులారా ఉయ్యాలో.. మీరందరు వస్తిరి ఉయ్యాలో.. నాకొడుకేడి ఉయ్యాలో..’ అంటూ మహిళలు బతుకమ్మ చుట్టూ పాటకు అనుగుణంగా లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ ఆడారు. గ్రామాలు మొదలుకొని వీధుల వరకు

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**తొలి అక్షరం/చిన్న గూడూర్, సెప్టెంబర్ 23:** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు ఈరోజు సాయంత్రం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ రెస్పాండ్ టైం ఎక్కువ సమయం పట్టకుండా చేరుకునే విధంగా పని చేయాలనీ అన్నారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు ఆరాతీశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%o% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వర్టికల్ లొ భాగంగా పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ సురేష్, మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, ,ఎస్సై ఝాన్సీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# గిరిజన హాబిడేషన్ తండాలకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

**- లంబాడ ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ (ప్రతినిధి)సెప్టెంబర్ 23:** నెక్కొండ మండల కేంద్రం లోని గత ప్రభుత్వాలు నూతనగ్రామ పంచాయతీ లు ఏర్పాటు చేయడంజరిగింది,కానీ గ్రామపంచాయతీ నూతన భవనాలను అనుకూలంగా నిర్మించ లేదు కావున లంబాడ ఐక్యవేదిక( లైవ్ ) వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో అజ్మీర్ మంగ నాయక్ తండ గ్రామ పంచాయతీ ఏర్పాటు అయింది కానీ గిరిజన హాబిడేషన్ అయినా మాలోతుపెద్ద భీక్య తండా,మూడు నరసింహ తండా,బోరింగ్ తండా మరియు గొల్లగూడెం గ్రామ ప్రజల కొత్త గ్రామపంచాయతీ గ్రామం అజ్మీర్ మంగ్య నాయక్ తండ కంటే మాలోత్ పెద్ద బిక్య తండాలో గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసినట్లయితే అన్ని తండా ప్రజలకు అనుకూలంగా ఉండడం జరుగుతుందని ప్రజలకు అభిప్రాయం మేరకు ఈ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. మండలం నెక్కొండ, జిల్లా వరంగల్ కు పైన పేర్కొన్నటువంటి హ్యాబీడేషన్ లో ఉన్న తండాలను మేజర్ గ్రామ పంచాయతీ అయిన అజ్మీర్ మంగానాయక్ తండా కు వెళ్ళుటకు కనీసం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది.కావున ఇక్కడ ఉన్న ప్రజలు వేరే వేరే తండాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో కనీస రోడ్డు సౌకర్యాలు కూడా లేవు,గ్రామ పంచాయతీలలో అతిపెద్ద హ్యాబీడేషన్ అయినటువంటి మాలోత్ బీక్య తండా నుండి దాన్ని ఆనుకొని ఉన్న మూడు నరసింహ తండా,బోరింగ్ తండా, గొల్లగూడెం కలిపి సుమారు 650 మంది జనాభాగలదు,కావున నూతన గ్రామ పంచాయతీ భవనం మాలోత్ పెద్ద బిక్య తండా అయితేనే సౌకర్యవంతంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా కొనసాగించాలని మండల నెక్కొండ.ఎంపీడీవో కార్యాలయం లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్మీర మంగ్య నాయక్ తండా మాజీ సర్పంచ్ మాలోత్ సరోజ –వెంకట్ నాయక్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ లాల్,డిసిసి బ్యాంక్ డైరెక్టర్ వీరన్న,బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్,ఫీల్డ్ అసి స్టెంట్ నెహ్రూ,వార్డ్ నెంబర్ బంగి,మాలత్.వెంకన్న,రాంబాబు,బానోతు విజేందర్ వీరన్న లు గ్రామపంచాయతీ అభివృద్ధికి ముందు పడుతూ వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

# మల్లంపేట పాఠశాలకు టేబుల్లు బహుకరణ



**తోలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 23:** పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట గ్రామ ఉన్నత పాఠశాల కు టేబుళ్ళ కొనుగోలు కోసం అదే గ్రామానికి చెందిన కరణం శివతేజ జ్ఞాపకార్థం వారి తండ్రి సాయినాథ్ రావు నగదును బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కి నగదు ను అందించారు. ఆయన వెంట మల్లంపేట మాజీ సర్పంచ్ బాపురెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష, ఎల్ కిషన్, అంగన్వాడి ఉపాధ్యాయులు కరణం కవిత ఆయా లక్ష్మి తదితరులున్నారు.

# మెగా లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- రాజీమార్గం రాజా మార్గం: వంగర ఎస్సై దివ్య**

**తొలి అక్షరం/భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సెప్టెంబర్ 23 నుండి 28 వరకు జరగనున్న మేఘా లోక్ఆదాలత్ ను కేసులు ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని వంగర ఎస్సై దివ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ రాజీమార్గం రాజా మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకొని సమయము, డబ్బులను వృధా చేసుకోవద్దని తెలిపారు.ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి 28 వరకు హనుమకొండ కోర్టులో నిర్వహించే మేఘా లోక్ అదాలత్ లో పలు కేసులు ఉండి కోర్టు చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోతున్న వారు తమ కేసులను రాజీ కుదుర్చుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశమని తెలిపారు.యాక్సిడెంట్ కేసులు,క్రిమినల్ కేసులు,కొట్టుకున్న కేసులు,సివిల్ కేసులు,చీటింగ్ కేసులు,వివాహ,కుటుంబ తగాదా కేసులు,రాజీ పడి ఇరుపక్షాల అంగీకారంతో శాశ్వతంగా పరిష్కరించుకోవచ్చన్నారు.కేసులు ఉండి రాజీ పడదలచుకున్నవారు పూర్తి సమాచారం కోసం వంగర పోలీస్ స్టేషన్8712685132,9951920332 నంబర్లను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

# దళితుడు ఇంటి స్థలాన్ని ఆక్రమించి జయరాజు మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23:** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యుల ఇల్లు ఇంటి స్థలాన్ని ఆక్రమణ చేస్తూ జయరాజు మరణానికి కారణమైన అడపా శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారు లు గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరియు నాయకులు డిమాండ్ చేశారు రామచంద్రాపురం గ్రామం వెళ్లి చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇల్లు ఇంటి స్థలాన్ని పరిశీలించారు అనంతరం పోలీసు రెవెన్యూ అధికారులను కలిసి జయరాజు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ పెరుమాళ్ళపల్లి భాస్కర్ జమ్మి వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# పడమటి గూడెం గ్రామంలోని ఐమాక్స్ వెలుగులు

**- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**





**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 23:** మండలం లోనిపడమటి గూడెం గ్రామంలోని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రత్యేక నిధుల నుంచి రెండు హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పాలయ్య జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి కొబ్బరీ కాయ కొట్టి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల మధ్య ప్రారంభించారు.. బొడ్రాయి సెంటర్ దగ్గర మరియు గ్రామ స్టేజి వద్ద ఏర్పాటు చేశారు.... ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉన్నది అని, గతములో 30లక్షల సీసీ రోడ్డు పనులు ఇచ్చి పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ ఇతర తరగతి గదులకు విద్యుత్ మరియు మైనర్ రైపైర్లు జరిగాయని ఎంఎల్ఏ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై కేసు కొట్టివేత

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 :** ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ నాయకుల పై నమోదైన కోడ్ ఉల్లంఘన కేసును హనుమకొండ పీసీఆర్ కోర్టు సోమవారం కొట్టేసింది. ఈ కేసులో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రహీం, శ్రీను, రంజిత్, స్వామి, సుధాకర్ ల పై ఎన్నికల ప్రవర్తన, నియమావళిని ఉల్లంఘిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఏప్రిల్ లో నెలలో ప్రచారం చేశారనే ఆరోపణలపై హనుమకొండ పోలీసులు వారి పై కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణ కు రాగ... ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్, వేణు పటేల్, లీగల్ సెల్ సభ్యుల వాదనల అనంతరం కేసును కొట్టి వేశారు. ఈ పార్టీ కార్యకర్తలు వారికీ న్యాయ సహాయం అందించేలా కృషి చేసిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కి, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.

# మండల కేంద్రంలో ప్రజావాణి

**- సమస్యలపై అర్జీలు సమర్పించిన ప్రజలు - స్వీకరించిన ప్రత్యేకాధికారులు**

**- పరిష్కారానికి కృషిచేస్తామని వెల్లడి - కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన భూమిని అక్రమంగా ఆక్రమించారని ఇండియన్ గ్యాస్ ఓనర్ కశ్యపపై ఫిర్యాదు - తిరుమలాయపాలెం మండలం నుంచి సుబ్బులేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి ప్రజావాణి కార్యక్రమం ఒకటి ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల ఎంపీడీఓ. షేక్ షీలార్ సాహెబ్ అన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్ తహసీల్దార్ పివి రామకృష్ణ , ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహిం చారు. ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన యొక్క భూమిని అదే గ్రామానికి చెందిన మరో మాజీ ఎంపిటిసి కశప్ప ఆక్రమించాడు అంటూ బాధితురాలు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది . అలాగే తిరుమలాయపాలెం మండలంలో నుంచి బ్లేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని 12 గ్రామపంచాయతీలతో నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రానందించిన కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, ఆర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ద్వారా తెలుసుకుని వరద బాధితులకు సాయం అందించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు





**తోలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామంలో వరద ఉధృతి కి గురై ప్రజలు పడుతున్న ఇబ్బందులు చలించి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ద్వారా తెలుసుకుని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో పని చేసే సిబ్బంది తో పాటు ఖమ్మం సిబ్బంది తమ వంతు సాయం గా దుప్పట్లు, బెడ్ షీట్లు అందించారు. వాటిని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు వరద బాధితులకు అందజేశారు.ఆకేరు వరదకు రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు.వారిని ఆదుకోవడం కోసం గిడ్డంగుల సిబ్బంది తమ వంతు సాయం గా వారికి దుప్పట్లు,బేడీషీట్లు అందించామని తెలిపారు..ఈ కార్యక్రమంలో జయంతి లాల్, గుగులోతు మోహన్, సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...

**తోలి అక్షరం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:** జిల్లా విద్యాదికారి జనార్దన్ రావు మరియు ఇతర అధికారులతో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు షూ పంపిణీ చేశారు.ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొట్టమొదటి సారిగా షూ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం రాష్టంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా మన జిల్లాలో మన మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది మన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ ప్రత్యేక చొరవ వల్ల రాష్టంలో మొదటి సారి మన జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్ లో చదువుతున్న 22318 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా షూ పంపిణీ చేయడం జరుగుతుంది ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ కి మరియు ఇందుకు సహకరించిన జిల్లా అధికారులకు నా యొక్క అభినందనలు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకు మొదటి ప్రాధాన్యత అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు, బదిలీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠ శాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలు సాదించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నాం కాబట్టే విద్యార్థులు బాగా చదువుకొని తల్లి దండ్రుల పేరు నిలబెడుతూ ఉన్నత స్థాయికి ఎదుగాలని కోరారు.



# హనుమకొండలో రామకృష్ణ ధ్యాన మందిర్ ఒక దివ్య క్షేత్రమౌతుంది: మాజీ ఎంపి వినోద్ కుమార్





**తోలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23:** హనుమకొండలో శ్రీ రామకృష్ణ సేవా ధ్యాన మందిర్ ఒక దివ్య క్షేత్రంగా పరవడిల్లుతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ రామకృష్ణ సేవా మందిర్ నిర్మాణ పనులను తెరాస నేతలు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, హనుమకొండ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, ముద్దసాని సహెూదర్ రెడ్డి, మేడిపల్లి శోభన్ బాబు, చింతల యాదగిరి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తో కలిసి సందర్శించారు. సదరు ధ్యాన మందిర్ కట్టడంలో చేపట్టాల్సిన దశలవారీ పనుల గురించి చర్చించారు. నిధుల సేకరణ విషయంలో గ్రానైట్, లిఫ్ట్, రూఫ్ సీలింగ్, డోర్స్ / విండోస్, ఎలక్ట్రికల్ /సానిటరీ ఫిట్టింగ్స్ వగైరా ఖర్చుల అంచనాలు ప్రకటించి వాటిని భరించే దాతలనుండి స్వీకరించాలని వినోద్ కుమార్ సూచించారు. భావి తరాలను సంస్కారవంతంగా, మహెూన్నతంగా తీర్చిదిద్దే దివ్య మందిరంగా, ఈ కాలనీకి వన్నె తెచ్చే దర్శనీయ ప్రాంగణంగా నిలుస్తుందని, తమ పక్షాన ఈ మందిర నిర్మాణానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా సహాయ-సహకారాలు అందిస్తున్న వారందరికీ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సేవా సమితి సభ్యులు కె. శ్రీనివాస స్వామి, కేవి రావు, కె.సూర్య, చిదర అంజనీ దేవి, బోయినపల్లి పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చైర్మన్ రవీందర్ రావు











**తోలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23:** హసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము, గోదాం, సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు 39వేల మేర రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సుమారు రుణమాఫీ 436కోట్ల రూపాయల మేర రుణమాఫీ ఇప్పటి వరకు జరిగింది. అలాగే రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్, అదేవిధంగా దసరా నాడు రైతులకు రైతు భరోసా ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి. రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన ముఖ్యమంత్రిగా రైతులు అప్పులో పుట్టి అప్పులతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి గారు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి నా మాట నిలబెట్టుకోవడం జరిగింది. కానీ ప్రతిపక్షాలు అవాక్కలు చేవాక్కులు పేలుతూ ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం వద్దేచూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ వారి సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి మన సీఎం ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు, డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, హాసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, రిజిస్టార్ జగన్ మోహన్ రావు, డిసివో, ఏవో, మార్కెట్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు మహిళా నాయకురాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ

**తోలి అక్షరం/వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎల్బీ నగర్ లోని క్రిస్టల్ గార్డెన్స్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగారాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మంత్రి కొండా సురేఖ పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, ప్రజా ప్రభుత్వమని, ఏం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ.. వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ.. మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, వివిధ శాఖ అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.




తొలి అక్షరం
మంగళవారం 24 సెప్టెంబర్ 2024




# ఆస్కార్‌కు లాపతా లేడీస్

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ మాజీ సతీమణి కిరణ్‌రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' అరుదైన ఘనత సాధించింది. 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికైంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని అధికారికంగా తెలిపింది. స్పర్శ్ శ్రీవాత్సవ, నితాన్షి గోయెల్, ప్రతిభ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.మన దేశం తరఫున ఈ సినిమా ఆస్కార్‌కు కచ్చితంగా ఎంపికవుతుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కిరణ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. '2025లో ఆస్కార్ అవార్డుల్లో భారత్ తరఫున అధికారిక ప్రవేశానికి 'లాపతా లేడీస్' అర్హత సాధిస్తుందని నాకు పూర్తి నమ్మకముంది. ఈ సినిమా ఆస్కార్ వేదికపై మన దేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది నాతో పాటు మా యూనిట్ అందరి కోరిక' అని కిరణ్‌రావు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా 'లాపతా లేడీస్'ని తెరకెక్కించారు. ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ నిర్మించారు. ప్రతిష్టాత్మక టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో గతేడాది ఈ చిత్రాన్ని ప్రదర్శించడం విశేషం. సుప్రీంకోర్టు 75 ఏళ్ల వేడుకలో భాగంగా.. అడ్మినిస్ట్రేటివ్ భవనంలోని సి- బ్లాక్‌లో గల ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ ' అవార్డుల్లోనూ లాపతా లేడీస్ క్రిటిక్స్ ఛాయిస్ విభాగంలో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.

# న్యూ లుక్‌లో మహేశ్ బాబు



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహేశ్**


**రాజమౌళి సినిమాలో ఇదే లుక్ అంటూ ఊహాగానాలు**

తమ అభిమాన హీరోలను చూసినప్పుడు అభిమానులు పొందే ఆనందమే వేరు. ఇక సదరు హీరో న్యూ లుక్‌లో కనపడితే వారి సంతోషానికి హద్దే వుండదు. ఇప్పుడు మహేష్ న్యూలుక్‌ను చూసి ఆయన ఫ్యాన్స్ అలాంటి అనుభూతికే లోనవుతున్నారు. మహేశ్, రాజమౌళి కలయికలో రూపొందనున్న చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంలో మహేశ్ ఎలా కనిపించబోతున్నాడనే విషయంపై అభిమానుల్లో కాస్త ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఘట్టమనేని హీరో కూడా ప్రస్తుతం అదే మేకోవర్‌లో వున్నాడు. అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఇండియానా జోన్స్ నేపథ్యంలో వుంటుందని ఇటీవల రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంలో మహేశ్ లుక్‌పై రకరకాల వార్తలు ప్రచారంలో వున్నాయి. అయితే మహేశ్ తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వరద బాధితుల కోసం రూ. 50 లక్షలు, ఏఎంబీ సినిమాస్ తరఫున మరో రూ. 10 లక్షల విరాళం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో ఆయనను కలిసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ తో పాటు ఆయన సతీమణి నమ్రత కూడా వున్నారు. మహేశ్, రేవంత్ రెడ్డిని కలిసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలో లాంగ్ హెయిర్, గడ్డం, వైట్ ఫుల్‌హ్యాండ్ టీషర్ట్‌లో కనిపిస్తున్న మహేశ్ బాబును చూసి ఆయన అభిమానులు పండగ చేసుకుంటున్నారు. తమ హీరో రాజమౌళి సినిమాలో ఇదే లుక్‌లో కనిపించబోతున్నాడని చర్చించుకుంటున్నారు.

# క్యూట్ అవికా స్టన్నింగ్ లుక్స్



బాలికా వధు సీరియల్ దేశవ్యాప్తంగా బాగా పాపులారిటీ సొంతం చేసుకుంది. తెలుగు లో చిన్నారి పెళ్లి కూతురు గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సీరియల్ తో అవికా చిన్న పాప గా పరిచయం అయింది. ఆ సీరియల్ తో వచ్చిన గుర్తింపు కారణంగా టాలీవుడ్ లో ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలోనే నటిగా మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. పైగా ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా వరుసగా ఆఫర్లు వచ్చాయి. హీరోయిన్ గా అవికా కి టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. కొన్ని కారణాల వల్ల అవికా తక్కువ సమయంలోనే కనిపించకుండా పోయింది. అయితే కాస్త గ్యాప్ తర్వాత అవికా బౌన్స్ బ్యాక్ అయింది. బరువు పెరిగిన అవికా గ్యాప్ లో చాలా బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచింది. రీ ఎంట్రీ లో కుమ్మేస్తాను అనుకున్న అవికా కి నిరాశ మిగిలింది. ఎక్కువ సినిమా ల్లో నటించే అవకాశాలు రాలేదు. తెలుగు లో ఆఫర్లు ఎక్కువ రాకపోవడంతో ఇతర భాషల్లోనూ ప్రయత్నాలు చేసింది. ఇటీవల ఈమె బ్రదర్ సినిమాలో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా సైతం నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన అందమైన ఫోటోలను అవికా గోర్ షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేసి మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు ఎక్కువ మందికి నచ్చవు. కానీ అవికా బ్లాక్ అండ్ వైట్ లో కనిపించినా వావ్ అనిపించేంత అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందం కేవలం అవికా కే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అవికా అందాల ఫోటోలు చూసి వావ్ స్టన్నింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ వల్ల ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఈ అమ్మడికి దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో ఎంత అందంగా అయితే కనిపించిందో ఇప్పుడు అదే అందంతో, క్యూట్ గా స్టన్నింగ్ లుక్ లో అవికా కనిపిస్తోంది. వయసు పెరిగినా ఇంకా రెండు పదుల వయసుకు చేరువ అయిందా అనే అనుమానం కలిగేంత అందం ఈ అమ్మడి సొంతం అనడంలో సందేహం లేదు







**హరిహరవీరమల్లుపై కీలక అప్‌డేట్**

**మార్చి 28న విడుదల కానున్నట్లు ప్రకటన**

## హరిహర వీరమల్లు మార్చి 28న విడుదల

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా దీనిని విడుదల చేయనున్నట్లు తెలిపింది. 'అన్‌స్టాపబుల్ ఫోర్స్, అన్‌బ్రేకబుల్ స్పిరిట్ మార్చి 28న విడుదల కానుంది' అని పేర్కొంది. దీనిపై పవన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు తాజాగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 7 గంటలకు విజయవాడలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో షూట్ మొదలైంది. ఈ విషయాన్నీ చిత్రనిర్మాణ సంస్థ తెలియజేసింది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఇక్కడ షూట్ చేయనున్నారని సమాచారం. పవన్‌తోపాటు కీలక నటీనటులు ఇందులో భాగం కానున్నారని తెలుస్తోంది.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది.

# కన్నప్ప నుంచి మారెమ్మ పోస్టర్




మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడించే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహా భారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రవితేజ వారసులు.. తండ్రి కంటే భిన్నంగా..



మాస్ మహారాజ్ రవితేజ వారసులు మోక్షద, మహాధన్ తండ్రి బాటలోనే సినిమా ఇండస్ట్రీలోనే వారి కెరియర్ బిల్డ్ చేసుకునే పనిలో ఉన్నారు. అయితే తండ్రిలా యాక్టర్స్ గా మాత్రం ప్రయత్నం చేయడం లేదని తెలుస్తోంది. రవితేజ కూతురు మోక్షద వయస్సు ఇప్పుడు 21 ఏళ్ళు. ఆమె సొంతంగా బ్యానర్ స్టార్ట్ చేసి నిర్మాతగా అడుగులు వేయాలని అనుకుంటుందంట. ఇప్పటికే సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ దగ్గర ప్రొడక్షన్ టెక్నీక్స్ గురించి తెలుసుకునే పనిలో మోక్షద ఉందని టాక్ వినిపిస్తోంది. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి ముందుగా కొన్ని చిన్న సినిమాలు నిర్మించాలని ప్లాన్ చేసిందని ప్రచారం నడుస్తోంది. అందులో భాగంగా శ్రీవిష్ణుతో మోక్షద నిర్మాతగా మొదటి సినిమా చేస్తుందని సమాచారం.నిజానికి రవితేజ ముందుగా తన కూతురు నిర్మాతగా మారడానికి అభ్యంతరం వ్యక్తం చేసిన ఫైనల్ గా ఒకే చెప్పారని టాక్. మరో వైపు రవితేజ తనయుడు మహాధన్ ప్రస్తుతం 18 ఏళ్ళ వయస్సులో ఉన్నాడు. తండ్రి బాటలో హీరో అవుతాడని అందరూ భావించారు. గతంలో రాజా ది గ్రేట్ సినిమాలో చిన్నప్పటి రవితేజగా అతను అద్భుతమైన నటన తో మెప్పించాడు. అయితే మహాధన్ కి ఇప్పుడు ఫోకస్ డైరెక్షన్ మీద ఇంటరెస్ట్ ఉందని టాక్. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా మేకింగ్ స్టైల్ అంటే మహాధన్ కి ఇష్టం అంట. అందుకే స్ట్రాంగ్ రిఫరెన్స్ తో సందీప్ రెడ్డి వంగా దగ్గర అసిస్టెంట్ గా జాయిన్ అయ్యాడనే మాట వినిపిస్తోంది. రెండు, మూడు సినిమాలకి వర్క్ చేసిన తర్వాత దర్శకుడిగా ఎంట్రీ ఇవ్వాలని మహాధన్ ప్లాన్ చేసుకుంటున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే కొందరు వారసులు మేకింగ్ మీదుగా అవగాహన తెచ్చుకున్న తరువాత నటులుగా మారుతున్నారు. బహుశా రవితేజ కొడుకు కూడా అలానే చేస్తున్నాడేమో. మొత్తానికి రవితేజ కొడుకు, కూతురు సినిమా ఇండస్ట్రీలోనే కెరియర్ బిల్డ్ చేసుకుంటున్నారు. ఇక రవితేజ కెరియర్ ఆరంభంలో అసిస్టెంట్ డైరెక్టర్స్ గా కొన్ని సినిమాలకి వర్క్ చేశాడు. తరువాత నటుడిగా మారి ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రస్తుతం స్టార్ హీరో రేంజ్ కి వచ్చాడు. ఇక రవితేజ కొడుకుని అతని ఫ్యాన్స్ హీరోగా చూడాలని అనుకుంటున్నారు. మరి ఫ్యాన్స్ కోరిక మేరకు అతను హీరోగా మారుతాడా లేదంటే దర్శకుడిగానే కెరియర్ కొనసాగిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. రవితేజకి గాయం కావడంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే మరో ప్రాజెక్టుపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు.